క్లుప్తంగా

ఉద్యోగులు ఆలోచించి ఓటు వేయాలి


తిర్రే బాబూరావు

నరసాపురం : ఓట్లు వేసే క్రమంలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఆలోచన చేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఉండాలని మున్సిపల్ రిటైర్డ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ తిర్రే బాబూరావు సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆలస్యం చేస్తున్నరని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. అయితే ఇప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు అంతేకంటే ఎక్కువ మోసపూరిత హామీలతో ముందుకు వస్తున్నారని చెప్పారు. చంద్రబాబు హామీలు అమలు చేయడం అసాధ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తూనే ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు కుట్రపూరిత విష ప్రచారాన్ని గమనించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు విజ్ఞత చూపించాలని చెప్పారు. గతంలో ఉద్యోగులపై చంద్రబాబు వ్యవహరించిన తీరును గుర్తు చేసుకోవాలని సూచించారు.

ఎన్నికలను విజయవంతం చేయడానికి చర్యలు

నరసాపురం: మే 13న జరగనున్న ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా ముగించడానికి అన్ని చర్యలు చేపట్టినట్టు నరసాపురం ఆర్డీఓ, నరసాపురం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అచ్యుత్ అంబరీష్ చెప్పారు. ఆదివారం ఆయ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి పలుమార్లు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. అభ్యర్థుల ప్రచార ఖర్చు అంశంలో గట్టి నిఘా ఉంచామని వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు.

భక్తులతో ముత్యాలమ్మ ఆలయం కిటకిట

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలంలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బళ్ల సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మొగల్తూరు సబ్ స్టేషన్ పరిధిలో చెట్టు కొమ్మలు తొలగించే పనుల నిమిత్తం మొగల్తూరు మండలంలోని మొగల్తూరు, రామన్నపాలెం ఏరియాలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.


మొగల్తూరు 2వ సచివాలయం


మొగల్తూరులోని 3వ సచివాలయం


మొగల్తూరు 1వ సచివాలయం


కొత్తోటలోని సచివాలయం


పేరుపాలెం నార్త్‌లోని గ్రామ సచివాలయం

గ్రామ స్వరాజ్యం.. సచివాలయాలతో సాధ్యం

- గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయాలు
- పంచాయతీలకు సమకూరిన స్థిరాస్తి
- అన్ని సేవలూ గ్రామస్థాయిలోనే పొందుతున్న ప్రజలు

భారత దేశచరిత్రలో ప్రప్రథమంగా గడప వద్దకే పాలన తీసుకువచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుంది. ప్రతి రెండు వేల జనాబాకు గ్రామ, వార్డు సచివాయాలు ఏర్పాటు చేసి, సచివాలయానికి వివిధ విభాగాలకు సంబంధించి పది మంది ఉద్యోగులను నియమించి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పాలన అందిస్తున్నారు. కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. సంక్షేమ పాలన అందజేయడంలో గ్రామ సచివాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. అయితే ఈ సచివాలయాలకు సొంత గూడు కల్పించాలనే తలంపుతో ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి రూ.40 లక్షలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టింది. అనతికాలంలోనే ఆయా నిర్మాణాలు పూర్తయ్యి గ్రామ పంచాయతీలకు స్థిరాస్తి సమకూరింది. అలాగే ప్రజలకు కూడా అన్ని సేవలు గ్రామ సచివాలయాల ద్వారా గ్రామస్థాయిలోనే అందుతున్నాయి. మొగల్తూరు మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి రూ.8 కోట్ల నిధులతో 20 సచివాలయాలను నిర్మించారు.

– మొగల్తూరు

పాలన, సంక్షేమంలో జగనన్న ముందంజ


పెద్దపల్లవపాలెంలో ఓ అవ్వకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు : రాష్ట్రంలోని ప్రజలకు మంచి పాలన, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందంజలో ఉన్నారని నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మొగల్తూరు గ్రామంలోని పెద్దపల్లవపాలెం, గరువు పల్లవపాలెం, రాముల బందుగరువు తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ప్రసాదరాజుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆ ప్రాంతంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాల్లో మహిళలకు చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలోని దర్బరేవు డ్రెయిన్ వంతెన పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, త్వరలో పనులు ప్రారంభమువతాయన్నారు. గ్రామంలో రహదారులు నిర్మించుకున్నామని, మరిన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. గ్రామంలో రాబోయే రోజుల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా లక్షలాది రూపాయలతో పైప్ లైన్‌లు, ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవల కోసం ప్రజలు కార్యాలయాలు వద్దకు వెళ్లే పనిలేకుండా గ్రామంలోనే నాలుగు సచివాలయాలు, రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతు భరోసా కేంద్రాలు, నిర్మించామని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మీ గ్రామంలోనే ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు ప్రజల వద్దకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా గూడూరి ఉమా బాలకు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, మైలా రత్నకుమారి, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు మోకా మహాలక్ష్మి, లింగం ఏసుబాబు, వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణ చంద్రరావు, నాయకులు కర్రి ఏసుబాబు, ఆంద్రాజు చల్లారావు, కోటిపల్లి దొరయ్య, మోకా నాగశంకరం, మోకా శ్రీను, మోకా నరసింహస్వామి, వాటాల శ్రీను, రేవు నారాయణ మూర్తి, సాదనాల నాగరాజు, గుబ్బల నారాయణ మూర్తి, కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, బోణం నర్సింహరావు, షేక్ బాషా, సాదనాల రాము, వెంకటేశ్వరరావు, రాముడు, వాటాల సూర్యారావు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముగింపు దశకు రహదారుల నిర్మాణం

- రూ.93 కోట్లతో రహదారుల నిర్మాణాలు, అభివృద్ధి
- గ్రామాల్లో వేగంగా నిర్మాణాలు


రూ 28 కోట్లతో జరుగుతున్న ముత్యాలపల్లి-మోళ్లపర్రు బీచ్ రోడ్డు పనులు


రూ 12 కోట్లతో చురుగ్గా సాగుతున్న కాళీపట్నం పడమర - పాతపాడు రోడ్డు పనులు

నరసాపురం : నరసాపురం సముద్రతీర గ్రామాల్లో సుమారు రూ.93 కోట్లతో చేపట్టిన రహదారుల నిర్మాణ పనులు పూర్తికావచ్చాయి. ఆర్అండ్‌బీ నిధులతో చేపట్టిన ఈ రోడ్డు పనులు ఈ వేసవి కాలం ముగిసే సరికి పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు. ముఖ్యంగా తీర గ్రామాలను అనుసంధానం చేస్తూ ఈ రహదారులను అభివృద్ధి చేశారు. ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పేరుపాలెం బీచ్‌కు అనుసంధానంగా పలు ప్రధాన రహదారులను కొత్తగా నిర్మించారు. దీంతో పేరుపాలెం బీచ్ మరింత అభివృద్ధి చేసే ప్రయత్నం ప్రభుత్వం ముమ్మరం చేసినట్టుగా కనిపిస్తోంది. ఇక ఉమ్మడి పశ్చిమలో 19 కిలో మీటర్లు మేర సముద్ర తీరం ఉన్న ఏకైక ప్రాంతం నరసాపురం. ఏటా ఇక్కడి నుంచి రూ 300 కోట్ల వరకు మత్స్య ఉత్పత్తులు సాగుతాయి. కొబ్బరి ఎగుమతుల్లో కూడా తీర ప్రాంతం ప్రాముఖ్యతను కలిగి ఉంది. మరోపక్క బియ్యపుతిప్పలో నిర్మించే ఫిషింగ్ హార్బర్ పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఇప్పుడు ప్రధాన రహదారుల అభివృద్ధి భారీ నిధులతో చేపట్టారు. దీంతో హార్బర్ ప్రాంతానికి కూడా ప్రయాణ సౌలభ్యం మెరుగవుతుంది. అలాగే మత్స్య, కొబ్బరి ఎగుమతులకు ఉపయోగం ఉంటుంది. ఇప్పటికే 216 జాతీయ రహదారి మొగల్తూరు మీదుగా ఒంగోలు వరకూ అందుబాటులోకి వచ్చింది. ఇక తీర ప్రాంతం నుంచి నేరుగా జాతీయ రహదారికి మార్గం సుగమం అవుతుంది. ఉమ్మడి పశ్చిమలో తీరప్రాంతం పర్యాటక రంగం అభివృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకుని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీరప్రాంత రహదారుల అభివృద్ధికి ఇంతగా ప్రాధాన్యం ఇచ్చింది.

రోడ్ల పనుల వివరాలు

లిఖితపూడి- మల్లవరం- పెదలంక	రూ. 2 కోట్లు	అల్లంవారిమెరక-కెపిపాలెం (వయా మెట్రేవు-బీచ్ రోడ్డు)	రూ.8కోట్లు
సీతారామపురం-కొప్పర్రు	రూ.1.50 కోట్లు	ముత్యాలపల్లి-మోడి-మోళ్లపర్రు	రూ.28 కోట్లు
చిట్టవరం-కాజ	రూ.2 కోట్లు	పితానివారిమెరక-వైఎస్‌పాలెం	రూ.1కోటి
పసలదీవి-రామన్నపాలెం-మొగల్తూరు.	రూ.1.70 కోట్లు	కాళీపట్నం-పాతపాడు-జగన్నాథపురం	రూ.12 కోట్లు
పితానివారిమెరక-వైఎస్‌పాలెం	రూ.2.70 కోట్లు	మొగల్తూరు-బేతపూడి వయా వెంప	రూ.12.64 కోట్లు
లక్ష్మణేశ్వరం-పీఎం లంక	రూ.2 కోట్లు	నరసాపురం-కరింశెట్టివారిపాలెం, నరసాపురం-తూర్పుతాళ్ల	రూ.3 కోట్లు
కొత్తోట-దెయ్యాలతిప్ప-నీటితిప్ప-మర్రితిప్ప	రూ.9 కోట్లు.	కొప్పర్రు-లంకలకోడేరు, రుస్తుంబాదా-కొప్పర్రు	రూ.2.70 కోట్లు
బియ్యపుతిప్ప-మోళ్లపర్రు (సముద్రమొగ) చిన్నమైనవాని లంక, పీఎం లంక, మెట్రేవు	రూ.4.30 కోట్లు	పేరుపాలెం-కొత్తకాయలతిప్ప-మొగల్తూరు రాజుగారితోట-కొప్పర్రు	రూ.2.50 కోట్లు
నరసాపురం-కరింశెట్టివారిపాలెం	రూ.3 కోట్లు	కొండావారిపాలెం-రాజుగారితోట	రూ.1.10 కోట్లు

నేడు రెండు గ్రామాల్లో ప్రచారం

నరసాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సోమవారం రెండు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారయం ఆయన కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన విడుదల చేశాయి. ఉదయం 7 గంటల నుంచి నరసాపురం మండలం కొత్తనవరసపురం గ్రామంలో, అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి సరిపల్లి గ్రామంలోను ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు.

చెప్పాడంటే చేసే వ్యక్తి జగన్


కేపీ పాలెం సౌత్‌లోని అల్లంవారిమెరకలో ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రీకృష్ణంరాజు

మొగల్తూరు : చెప్పాడంటే చేసే వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అలాంటి వ్యక్తికి ముఖ్యమంత్రిగా మరోసారి అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు కుమారుడు శ్రీ కృష్ణంరాజు ఓటర్లను కోరారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని కేపీ పాలెం సౌత్ పంచాయతీలోని అల్లంవారి మెరక, అందే వారి మెరక, ఉప్పులూరి వారి మెరక, కొండేటి వారి మెరక తదితర ప్రాంతాల్లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు గురించి తెలిపే బ్రోచర్‌లను అందించారు. ఈ ఐదు సంవత్సరాల్లో మీ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కోట్లాది రూపాయలతో తీర ప్రాంత గ్రామాల్లో రహదారులు అభివృద్ధి చేసుకున్నామని, మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయన్నారు. గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే ఈ నెల 13న జరుగబోయే ఎన్నికల్లో మీ రెండు ఓట్లలో ఒక ఓటును అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్‌గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి సోంబాబు, ఎంపీటీసీ సభ్యుడు డీవీవీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు అల్లం అంజిబాబు, అందే తాత, కర్రి ఏసుబాబు, కంచర్ల బాబులు, అల్లం అంజిబాబు, అల్లం చిన్న, కందులపాటి రాజేశ్వరరావు, కొల్లాబత్తుల రవికుమార్, తన్నీడి గిరి, యడ్ల మోషేష్, కోడెల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలి


14వ వార్డులో ప్రజలను ఓట్లు అడుగుతున్న శారదావాణి

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ముదునూరి సతీమణి శారదావాణి ప్రజలను కోరారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం ఆమె పట్టణంలోని 14వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కావడంలేదన్నారు. చేయగలిగే పనులే కచ్చితంగా చెపుతూ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చారని వివరించారు. చంద్రబాబు మేనిఫెస్టో బూటమని, ప్రజలను మోసం చేయడానికేనని చెప్పారు. ముదునూరి గత ఐదేళ్ల నుంచి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. నియోజకవర్గం ముఖచిత్రం పూర్తిగా మార్చారని వివరించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జగనన్న పాలనలో అన్ని వర్గాలకూ మేలు



గుడాల గోపిని సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో ఆదివారం నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో గుడాల గోపి పాల్గొని మాట్లాడారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం సీఎం జగన్ బ్రాహ్మణ కార్పొరేషన్ పెట్టి వారి కోసం ఈబీసీ నేస్తం అమలు చేస్తున్నారన్నారు. అలాగే విద్య, వైద్యపరంగా రాయితీలు కల్పిస్తున్నారని వివరించారు. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల అనంతరం బ్రాహ్మణులకు చేయాల్సిన పనులన్నీ చేసి పెడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గుడాల గోపి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి వేద ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఈరంకి కాశీవిశ్వనాథం, శివదేవునిచిక్కాల సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు ర్యాలి శివరామకృష్ణప్రసాద్ (సిద్ధాంతి), చల్లా విశ్వేశ్వరరావు, స్మార్త పురోహిత సంఘ అధ్యక్షుడు సూరిబాబు, శిరగాలపల్లి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు బాబ్జి, దేవరకొండ సుబ్రహ్మణ్యం, వలివేటి యాజ్వ, గరిమెళ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని కూలిన వంతెన రెయిలింగ్

పెనుమంట్ర: పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెరువు సెంటర్‌లో ఆదివారం తెల్లవారు జామున నేలపోగుల కాలువ వంతెన వద్ద లారీ వంతెన రెయిలింగ్‌ను ఢీకొన్న ప్రమాదంలో తూర్పు గోదావరి జిల్లా విజ్జేశ్వరం గ్రామానికి చెందిన మలినేటి రాధాకృష్ణ అనే డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. డ్రైవర్‌ను 108 వాహనంలో తణుకు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో లారీ ముందుభాగం పూర్తిగా దెబ్బతినగా, టైర్లు సైతం ఊడిపోయాయి. వంతెన రెయిలింగ్ పూర్తిగా కూలిపోయి కాలువలో పడింది. ఈ ప్రమాదం జన సంచారంలేని సమయంలోజరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

వైఎస్సార్ చేయూతతో పేదింటికి భరోసా

- చిరు వ్యాపారంతో ఆర్థిక లబ్ధి
- ఏడాదికి రూ.18,750 వ్యక్తిగత ఖాతాల్లో జమ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఆర్థిక ప్రయోజనం
- 11,825 మంది లబ్ధిదారులకు రూ.22,17,18,750 లబ్ధి

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ పాలనంలో పేదింటికి ఆర్థిక ప్రయోజనం సమకూరింది. చిన్న, చిన్న అవసరాలు, చిరువ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థికంగా ప్రయోజనం పొందడానికి అవకాశం కలిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి వరుసగా వైఎస్సార్ చేయూత పథకం కింద 45 ఏళ్లు దాటి 60 ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన మహిలకు రూ.18,750 వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. దీంతో ఈ వర్గాలకు చెందిన మహిళకు ఆర్థిక ప్రయోజనం కలిగింది. ఈ సొమ్ములతో వ్యక్తిగతంగా చిన్నచిన్న అవసరాలకు వినియోగించుకున్నారు. మరికొంత మంది మహిళలు చిరువ్యాపారాలకు పెట్టుబడిగా వాడుకున్నారు. చిరువ్యాపారంలో వచ్చిన లాభాలను కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటూ పేద, మధ్య తరగతి కుటుంబాల మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధిస్తున్నారు.



పాలకొల్లు ఎల్అండ్‌టీ కాలనీలో చిరు వ్యాపారం నిర్వహిస్తున్న పెసరగంటి సోమ సుందరి

వైఎస్సార్ చేయూత లబ్ధి ఇలా

మండలం	లబ్ధిదారులు	లబ్ధి పొందిన మొత్తం
యలమంచిలి	3569	రూ.6,69,18,750
పాలకొల్లు	4937	రూ.9,25,68,750
పాలకొల్లు పట్టణం	3319	రూ.6,22,31,250

సీఎం జగన్ నా పెద్ద కొడుకు



సీఎం జగన్ నా పెద్ద కొడుకు లాంటివాడు. నాకు ముగ్గురు పిల్లలు. రెండోబిడ్డ రవిశేఖర్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశంలో ఉన్నారు. మూడో బిడ్డ సురేష్ స్థానికంగా వైఎస్సార్ సీపీలో చురుగ్గా తిరుగుతాడు. వైఎస్సార్ చేయూత పథకంలో నాకు రూ.18,750 చొప్పున మూడు సార్లు బ్యాంక్ ఖాతాలో డబ్బులు పడ్డాయి. ఆ డబ్బులతో నేను ఇంటి వద్ద భోజనాల విస్తర్లు, చిరుతిళ్లు షాపు పెట్టుకుని ఉపాధి పొందుతున్నాను.

– సనమండ మేరీ, బిళ్లహంపేట

చిరుతిళ్ల షాపు పెట్టుకున్నా



నాకు టిడ్కో సముదాయాల్లో రూ.500 ప్లాట్ ఉచితంగా వచ్చింది. రిజిస్ట్రేషన్ చేసి దస్తావేజులు కూడా అందజేశారు. వైఎస్సార్ చేయూత పథకంలో నాకు వరుసగా రూ.18,750 చొప్పున మూడుసార్లు అందాయి. ఆ డబ్బులతో చిరుతిళ్ల షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాను. నా మనవరాలు పదో తరగతి చదువుతోంది. ఆమెకు అమ్మ ఒడి పథకంలో సహాయం అందింది. సీఎం జగన్ పెట్టిన నవరత్నాలు మాకు చాలా ఉపయోగపడ్డాయి.

– పెసరగంటి సోమసుందరి, ఎల్అండ్‌టీ కాలనీ, పాలకొల్లు

టిఫిన్ సెంటర్ పెట్టుకున్నా



నాది పాలకొల్లు వెలమగూడెం. అద్దెకు ఉంటున్నాను. నేను అద్దెకు ఉంటున్న ఇంటివద్దే ఉదయం పూట టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నాను. టిడ్కో గృహాల్లో ప్లాట్ వచ్చింది. అయితే నా ప్లాట్ పనులు ఇంకా పూర్తి కాలేదు. వైఎస్సార్ చేయూత పథకంలో మూడు సార్లు డబ్బులు పడ్డాయి.

– మజ్జి రాజ్యం, లాకుపేట, పాలకొల్లు

జగన్ మళ్లీ సీఎం కావాలి



నా భర్త అప్పలస్వామి టింకరింగ్ పనిచేస్తారు. ప్రతి నెలా నా భర్తకు రూ.3 వేలు పింఛన్ అందుతోంది. నాకు చేయూత పథకంలో ప్రతి ఏటా డబ్బులు అందుతున్నాయి. నేను గుత్తులవారిపేటలో ఉంటాను. మా ఇంటికి సమీపంలో పాఠశాల ఉంది. చిరుతిళ్ల విక్రయించి ఉపాధి పొందుతున్నాను.

– శెట్టి సత్యవతి, గుత్తులవారిపేట, పాలకొల్లు

రెండోసారి సీఎంగా జగన్‌ను ఎన్నుకోవడానికి సిద్ధం



ఎస్.ఇల్లిందలపర్రులో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న ఉమాబాల, నరేష్‌రాజు



ఎస్.ఇల్లిందలపర్రులో ఎంపీపీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆహ్వానిస్తున్న దృశ్యం

పెనుమంట్ర: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎం చేయడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని నర్సాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. ఆదివారం పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లిందలపర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన గూడూరి ఉమాబాల, అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్‌రాజుకు ఎంపీపీ సతీమణి కర్రి రాధ ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు మరోసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ఎదురెళ్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముందుకు సాగాలంటే అది జగన్ వల్లే వల్లే సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డితో పాటు ఆయన సతీమణి రాధ మహిళలతో కలిసి ఇంటింటికీవెళ్లి మహిళలకు బొట్టు పెడుతూ 13న జరిగే ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ వనుం సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస్, ఉపసర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, కొవ్వూరి సూర్యభాస్కరరెడ్డి, కర్రి శంకర శ్రీరామారెడ్డి, గుబ్బల నాగేశ్వరరావు, వనచర్ల నరసింహం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

ఎస్.ఇల్లిందలపర్రు గ్రామంలో పలువురు తటస్థులు ఆదివారం ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామానికి చెందిన వెలగల వరహాలరెడ్డి, కర్రి సాయికనికిరెడ్డి, వెలగల మణికంఠరెడ్డి సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీకి పని చేస్తూ ఆయన మరోసారి సీఎం కావాలంటూ తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ముగ్గురుకి పార్టీ కండువాలు కప్పిన ఎంపీపీ వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు.

రామలింగేశ్వరుని సన్నిధిలో అన్నసమారాధన



స్వామి వారి అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో అఖండ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటుచేశారు. గత నెల 18న జరిగిన శ్రీ పార్వతి సమేత శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీ సమేత శ్రీ జనార్ధనస్వామి వార్ల కల్యాణ మహోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వామివారి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుమారు ఐదు వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టడమే చంద్రబాబు నైజం

పెనుగొండ: ప్రజలను మభ్యపెట్టి చంద్రబాబు రాజకీయం చేస్తారని, ఎన్నికల అనంతరం వారిని మోసం చేయడం ఆనవాయితీగా మారిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా ఆదివారం సిద్ధాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నరసాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో పాటు అసెంబ్లీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ఆది నుంచి ఇచ్చిన మాటను నిలుపుకోడని మండిపడ్డారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఏనాడూ ప్రజలకు అండగా లేరన్నారు. ప్రతి హామీని తుంగలోల తొక్కి ప్రజలను ఏదోవిధంగా మభ్యపెట్టడం అలవాటుగా మార్చుకున్నారన్నారు. 2014లో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ అని మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాకా మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం సూచనలతో చేసిన చట్టం పైనా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. చివరకు ఎన్నికల కమిషన్‌తో చివాట్లు తిన్నారన్నారు. అయినా బుద్ధి మార్చుకోవడం లేదన్నారు. ప్రజలు చంద్రబాబు కుయుక్తులకు బలికాకుండా సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన రామయ్య, ఎంపీటీసీ సభ్యులు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి రాముడు, సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెల శ్రీను, కాసాని శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, గ్రామ అధ్యక్షుడు జుత్తిగ దామోదర్, కుడిపూడి సూరిపండు, పెచ్చెట్టి జేమ్స్, కుడిపూడి రామకృష్ణ, గాజుల బులి పుల్లారావు, నక్కా కృష్ణ, రాజమహేంద్ర వరపు మోహనరావు, సామ్యేలు, డేవిడ్, శీలం ఏడుకొండలు, మేడపాటి వీర్రెడ్డి, కుడిపూడి సుబ్రహ్మణ్యం, కుడిపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సిద్ధాంతంలో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థిస్తున్న శ్రీరంగనాథరాజు

ఉపాధ్యాయుడు హేమంత్‌కు సాహితీ శేఖర అవార్డు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, కవి, సాహితీ వేత్త డీటీ హేమంత్ సింగ్‌ను సాహితీ శేఖర బిరుదతో సత్కరించారు. తెలంగాణ పెద్దపల్లిలోని ఆదివారం నిర్వహించిన మంథనిలో శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సంస్థ వార్షికోత్సవ సభలో తనను సత్కరించారని హేమంత్ సింగ్ ఫోన్‌లో విలేకరులకు తెలిపారు. 60 రోజుల కవితల పోటీల్లో పాల్గొని 60 కవితలు రాసినందుకు గానూ కవనతేజం పురస్కారాన్ని అందజేశారన్నారు. సంస్థ అధ్యక్షుడు దూడపాక శ్రీధర్, కళారత్న పొట్లూరి హరికృష్ణ, పర్యావరణవేత్త పిట్టా రవికుమార్, పార్ల వేణుగోపాల్, సాహితీ విమర్శకులు వైరాగ్యం ప్రభాకర్ తదితరులు పాల్గొని తనను సత్కరించినట్లు ఆయన తెలిపారు.

గ్రామాల్లో ప్రచార జోరు

గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఆదివారం ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్

ప్రచార పర్వం



పెనుమంట్ర: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



పెనుమంట్ర: ఆలమూరులో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



పెనుగొండ: ఆచంటలో పర్యటిస్తున్న నాయకులు



పెనుగొండ: ప్రచారం నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు



యలమంచిలి: ఏనుగువానిలంకలో ప్రచారం చేస్తున్న దృశ్యం



పోడూరు: గుమ్మలూరులో ప్రచారం చేస్తున్న నాయకులు



పోడూరు: మట్టపర్రులో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



పాలకొల్లు అర్బన్: ఇంటింటి ప్రచారం చేస్తున్న దృశ్యం

నేటి నుంచి ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

పెనుగొండ: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు సోమవారం నుంచి పోస్టల్ బ్యాలెట్‌లను వినియోగించుకోవచ్చని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆచంటలోని ఎంవీఆర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో వినియోగించుకోవచ్చునని వివరించారు. 6,7 తేదీల్లో నియోగించుకోని వారికి మరో అవకాశం 10,11 తేదీల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. అయితే, సరైన కారణం చూపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

కూటమి నాయకులను నమ్మితే నట్టేట మునిగినట్లే



యలమంచిలిలో ప్రచారం నిర్వహిస్తున్న గూడూరి ఉమాబాల, గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడంటే చేస్తారని, కూటమి నాయకులను నమ్మితే నట్టేట ముంచుతారని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల చెప్పారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)తో కలసి ఆదివారం యలమంచిలి మండలంలోని కొంతేరు, కాజ పడమర, కాజ తూర్పు, ఊటాడ గ్రామాలలో జీపు యాత్ర చేశారు. ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి వాటి అమలుకు అహర్నిశలు శ్రమిస్తారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో ఎన్నికల సమయంలో మాత్రమే మనకు కనిపిస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ గత ఐదేళ్లలో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత జగనన్నది అన్నారు. ఆయన రుణం తీర్చుకునే అవకాశాన్ని ఓటర్లంతా సద్వినియోగం చేసుకుని ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, ఉచ్చుల స్టాలిన్, గుబ్బల తమ్మయ్య, జక్కంశెట్టి భాగ్యలక్ష్మి సుభాష్‌చంద్రబోస్, నిమ్మకాయల హిమబిందు రామకృష్ణ, నిమ్మకాయల సత్యనారాయణ, పెచ్చెట్టి కృష్ణాజీ, గుబ్బల వేణు, గుబ్బల రామకృష్ణ, పాలంకి శ్రీనివాసరావు, జవదాల సువర్ణరాజు, కొక్కిరిగడ్డ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.